# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :సోమవారం 02 జూన్ 2025

DIGITAL EDITION


## సీఎం రేవంత్‌ను కలిసిన మంద కృష్ణ మాదిగ..



ప్రజా గొంతుక డెస్క్ పద్మశ్రీ పురస్కార గ్రహీత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఇవాళ ఉదయం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వంగా కలిశారు.ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అత్యంత ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న మందకృష్ణ మాదిగను సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా సామాజిక న్యాయం తో పాటు ఎస్సీ వర్గీకరణ లో ఆయన చేసిన కృషిని సీఎం ఎంతగానో కొనియాడారు. ఇరువురు నేతలు ఎస్సీ వర్గీకరణ ఉద్యమ ప్రస్థానంతో పాటు ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమంలోని కీలక ఘట్టాలను, ఎదురైన సవాళ్లను, గత అనుభవాలను మంద కృష్ణ మాదిగ సీఎం రేవంత్‌తో ప్రస్తావిస్తూ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

## బీసీల రిజర్వేషన్ల అమలుకై పోరాటం




ప్రజా గొంతుక డెస్క్ జాగృతి అనుబంధ సంస్థగా యునైటెడ్ ఫూలే ఫ్రంట్‌ని చేస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆదివారం యూపీఎఫ్ నాయకులతో ఆమె సమావేశమయ్యారు.సందర్భంగా యూపీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. యూపీఎఫ్ కన్వీనర్గా బొల్లా శివశంకర్, కో ఆర్డినేటర్గా ఆలకుంట హరి, అడ్వైజర్గా గట్టు రామచందర్ రావు, మరో 50 మందిని కో కన్వీనర్లుగా నియమించారు.అనేక పోరాటాలతో సాధించుకున్న బీసీ రిజర్వేషన్లు అమల్లోకి తెచ్చే వరకు తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఉద్యమాలను కొనసాగుతాయని ఆమె అన్నారు. త్వరలోనే బీసీ బిల్లులు సాకారం అయ్యేందుకు కవిత కార్యచరణ ప్రకటిస్తామన్నారు. బీసీల రిజర్వేషన్లను అమల్లోకి తీసుకురావడమే ఏకైక లక్ష్యంగా తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు.


## వాట్సప్ లో నాలుగు కొత్త ఫీచర్లు..!

ప్రజా గొంతుక డెస్క్



వాట్సాప్‌లో కొత్తగా నాలుగు ఫీచర్లు చేరబోతున్నాయి. కొల్లేజ్, మోర్ విత్ మ్యూజిక్, స్టిక్కర్స్, యాడ్ యువర్స్ అనే కొత్త ఫీచర్లు రాబోతున్నాయి.ఆరు ఫొటోలతో లేఅవుట్‌తో కొల్లేజ్‌ను రూపొందించవచ్చని మె టా తెలిపింది.ఎడిటింగ్ టూల్స్‌తో స్టేటస్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకోవచ్చు. 'మోర్ విత్ మ్యూజిక్' ద్వారా వాట్సాప్ యూజర్లు పాటను నేరుగా స్టేటస్‌గా పెట్టుకోవచ్చు. 'స్టిక్కర్' ఫీచర్ ద్వారా ఫొటోలను స్టిక్కర్లుగా మార్చుకోవచ్చు. 'యాడ్ యువర్స్' ఫీచర్ ద్వారా స్టేటస్ సంభాషణలో స్నేహితులను చేర్చుకోవచ్చు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవనికి ఏర్పాట్లు



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, జూన్ 2వ తేదీ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం భారీ ఎత్తున పలు కార్యక్రమాలను వేడుకగా నిర్వహిస్తోంది.సికింద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్స్లో సీఎం రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకుముందు, ఆయన గన్ పార్కు వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తారు. ఇదే వేదిక నుండి ఆయన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు



## ఎక్కడ నుంచైనా రేషన్ తీసుకోవచ్చు


ప్రజా గొంతుక డెస్క్ లబ్ధిదారులు రైస్ కార్డు నమోదైన డీలర్ దగ్గరే కాకుండా.. వారి నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించినట్టు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పిఠాపురం గాంధీ బొమ్మ సెంటర్ నూకాలమ్మ గుడి వీధిలో చౌకధరల దుకాణం వద్ద రేషన్ సరకుల పంపిణీని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం ప్రారంభించారు.

## ఎప్పుడు ఏ పదవి ఇవ్వాల్లో పార్టీకి తెలుసు



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఎవరెవరికి పదవులు ఎప్పుడు రావాలో అధిష్టానం చూసుకుంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి స్పష్టం చేశారు.విజయశాంతి మాట్లాడుతూ.. పదవుల విషయంలో తన వైఖరిని స్పష్టం చేశారు. సరైన సమయంలో పదవులు వస్తాయని, ఎవరికి పదవులు ఇవ్వాలో పార్టీ అధిష్టానానికి బాగా తెలుసని అన్నారు. గతంలో కొన్ని కమిటీల్లో తన పేరు లేకపోయినా, భవిష్యత్తులో మరో కమిటీలో అవకాశం దొరకవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.విజయశాంతి వ్యాఖ్యలను కాంగ్రెస్‌లో ఆమె ఓపిక, పార్టీ పట్ల నిబద్ధతకు నిదర్శనంగా రాజకీయ విమర్శకులు పేర్కొంటున్నారు.

## మళ్లీ భానుడి భగభగలు తప్పవా.?



ప్రజా గొంతుక డెస్క్ రుతుపవనాల కదలిక ఈశాన్య భారతదేశం వైపు చురుగ్గా సాగుతోందంటే, దక్షిణ భారతదేశంలో మాత్రం అది మందగించింది. దీంతో తెలంగాణలో వర్షాల ఉత్సాహానికి కొంత బ్రేక్ పడింది.వాతావరణ కేంద్రం ప్రకారం జూన్ ప్రారంభంలో వర్షాల తీవ్రత తగ్గి, మళ్లీ ఎండలు పెరిగే అవకాశముందని వెల్లడించింది.మే 31, జూన్ 1 తేదీల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల్ జిల్లాలకు గ్రీన్ అలర్ట్ జారీ చేశారు. మిగతా ప్రాంతాల్లో పొడి వాతావరణమే కొనసాగనుంది.



# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి కుర్చీల వితరణ

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ధరూరు మండలం పారచర్ల గ్రామానికి చెందిన గౌళ్ళ వీరేష్ నాయుడు పూజిత దంపతులు 50 ప్లాస్టిక్ కుర్చీలు బహూకరించారు. దేవాలయ అర్చకులు, వాల్మీకి పూజారులకు అందజేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతకు స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని అందజేశారు.

# జనం మెచ్చిన జనహృదయనేత కల్లూరి హరికృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు.

సీనియర్ యువజన నాయకులు పైనమ్ సందీప్. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమ నేత. పట్టుబట్టి జట్టు కట్టి జనం కోసం పాటుపడే గొప్ప వ్యక్తి కల్లూరి హరికృష్ణ.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 1 :



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తెగించి కొట్లాడిన ఉద్యమ నాయకులు పట్టు బట్టి జట్టు కట్టి జనం కోసం పాటు పడే గొప్ప వ్యక్తి హరికృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు అంటూ వేనోళ్ళ పొగిడిన జనం నోట్లో నాలుకలా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మెదక్ జిల్లా ఎంపీపీలపురం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ జన్మదిన సందర్భంగా ముందస్తుగా వారి అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెదక్ జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా శివంపేట్ మండల అధ్యక్షులు,మెదక్ జిల్లా యూత్ నాయకులు పైనమ్ సందీప్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఎంపీపీల పోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ సర్పంచ్ స్థాయి నుండి ఎన్నో పదవులు పొందీ జనం మెచ్చిన జననాయకుడని రాష్ట్రస్థాయిలోనే మంచి గుర్తింపు పేరు ప్రఖ్యాతలు గాంచిన వ్యక్తి అని తెలిపారు. మెదక్ జిల్లాలోనే ప్రజల మనిషిగా పేరు ప్రఖ్యాతలు సముపార్జించాడని అందరి వాడులా అన్నా అంటే నేనున్నా అంటూ పిలిస్తే పలికే నాయకుడు హరికృష్ణ అని చెప్పొచ్చు. అనంతరం చరవాణి ద్వారా మెదక్ జిల్లా ఎంపీపీల పోరం అధ్యక్షులు కల్లూరు హరికృష్ణ మాట్లాడుతూ ఇంత ఆధర అభిమానం చూపిస్తున్న ప్రజా ప్రతినిధులకు మెదక్ జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

# రాజగోపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మునుగోడు శాసనసభ్యులు మా అందరి ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామికి మరియు శ్రీ కాశీ విశ్వేశ్వరునికి పంచామృత అభిషేకములు అష్టోత్తర పూజా కార్యక్రమము శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయకమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతుల పేరున అర్చన ఆశీర్వచనం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బువెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినము పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆ సీతారామచంద్రస్వామిని కాశీ విశ్వేశ్వరుని ఒకే ఒక కోరిక కోరుకోవడం జరిగింది. మునుగోడు ప్రాంత అభివృద్ధి జరగాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని త్వరలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో చోటు కల్పించే విధంగా భగవత్ సంకల్పం ఉండాలని ఆ దేవదేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు పులిహోర స్వీట్ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షుడు మోగుదాల రమేష్ గౌడ్, దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, వెంకటేశం,వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ,మాజీ వైస్ ఎంపీపీలు ఉప్పు భద్రయ్య, బొంగు జంగయ్య, బాలకృష్ణ గౌడ్, బాబా షరీఫ్, గౌడ్, బత్తుల విప్లవ గౌడ్,దీప రాజు, బొబ్బిలి రాజేందర్, పాక చిరంజీవి, కంచర కుంట్ల రామిరెడ్డి, ఎస్ కే జానీ బాబు, బండమీద వెంకటేష్, ఊదరీ నరసింహ, తూర్పునూరు శ్రీకాంత్ గౌడ్, వర్కాల రాము గౌడ్, దాకోజి అజయ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.. ఇట్లు .. బొబ్బిళ్ళ మురళి చైర్మన్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం భవాని నగర్ చౌటుప్పల్..



# చిన్న కొండూరు లో రాజగోపాల్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చిన్న కొండూరు ఆధ్వర్యంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బక్క కిషన్ ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు మాజీ సర్పంచులు బక్క శ్రీనాథ్,తిగుల పెంటయ్య , వార్డ్ మెంబర్లు చెక్క యాదయ్య,గడ్డం సత్తయ్య,మండల ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్క రాములు , డొప్ప అంజయ్య ,ఉదర రమేష్, నత్తి శంకరయ్య, తెగుల యాదయ్య, చీమకండ్ల మహేష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీమ కండ్ల సాయిబాబు , నత్తి కిరణ్ బక్క సురేష్,సాదక్,సాయి, తదితరులు పాల్గొన్నారు

# గుండె ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో ఏ పాజిటివ్ రక్తం అందజేత..

హైదరాబాద్ కు వెళ్లి సకాలంలో రక్తాన్ని అందజేయడం అభినందనీయం..ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సువర్ణ (56) గుండె ఆపరేషన్ నిమిత్తమై హైదరాబాద్ లోని ప్రైవేట్ వైద్యశాలలో ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం మూడు రోజుల నుండి ప్రయత్నించిన దొరకకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అనిల్ సహకారంతో ఏ పాజిటివ్ రక్తాన్ని హైదరాబాద్ కు వెళ్లి అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా తల సేమియా వ్యాధి చిన్నారులు,గుండె ఆపరేషన్లు మరియు వివిధ చికిత్సల నిమిత్తమై హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాల్లో చికిత్స కోసం వెళ్ళినప్పుడు వారికి కావాల్సిన రక్తం దొరకకపోవడంతో వారి కుటుంబ సభ్యులు సంప్రదించడం జరుగుతుందని,వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం ఎల్లవేళలా ప్రయత్నం చేయడం జరుగుతుందని,రక్తదాతల సహకారంతో సకాలంలో రక్తాన్ని అందిస్తున్నామని అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన అనిల్ కు అభినందనలు తెలియజేశారు.

# రహదారివిస్తరణపనులను వేగవంతం చేయించండి

ఎంపీ రఘునందన్ రావును కలిసిన బిజెపి నాయకులు. రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ కొండలరావు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 1:



మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని చండి గ్రామం నుండి రెడ్యా తాండా, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాల మీదుగా అనంతారం చౌరస్తా వరకు వెళ్తున్న రెండు వరుసల రహదారి విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నందున ఆయా గ్రామాల ప్రజలు తరచు రోడ్డు ప్రమాదాలతో ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఇటీవలే కురుస్తున్న వర్షాలకు ఆ మట్టి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిపోయి చాలా ఇబ్బంది అవుతుందని, ఈ రెండు వరుసల రహదారి విస్తరణకు సెంట్రల్ రోడ్ ఫండ్స్ నుండి నిధులు గత రెండు సంవత్సరాల క్రితమే విడుదలయ్యాయని, ఈ రోడ్డు పనులు ప్రారంభించి దాదాపుగా పదిహేను నెలలు కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు మాత్రం నత్త నడకన సాగుతున్నాయని వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తిచేయాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండల్ రావు, యువ నాయకులు అశోక్ సాదుల, ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల భిక్షపతి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గారికి వారి నివాసానికి వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నాయకుల వినతి మేరకు రఘునందన్ రావు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పెద్దపట్లోళ్ల వెంకట్ రెడ్డి, కాశ ఆంజనేయ చారి, ఆకుల మల్లేష్, పవన్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రెవెన్యూ గ్రామానికి నాణ్యమైన విత్తనాలు

కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. వి. లక్ష్మీనారాయణమ్మ ప్రజా గొంతుక న్యూస్ జూన్ 1/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం )నాణ్యమైన విత్తనంతో సమృద్ధిగా పంటలు పండించి, తద్వారా దేశ సమగ్రాభివృద్ధికి తోడ్పడాలనే మహత్తర లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. “విత్తు కొద్దీ పంట” అనే నానుడిని నిజం చేస్తూ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈ నెల 2న కొత్తగూడెం జిల్లాలోని 23 మండలాల్లోని ప్రతి రెవెన్యూ గ్రామానికి నాణ్యమైన వరి, పెసర విత్తనాలను పంపిణీ చేశాయి.కార్యక్రమ ఉద్దేశ్యం, అమలుఈ విత్తన పంపిణీ కేవలం విత్తనాలు ఇవ్వడం మాత్రమే కాదు, దీని వెనుక ఒక పటిష్టమైన ప్రణాళిక ఉంది. ప్రతి రెవెన్యూ గ్రామం నుండి ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి ఈ విత్తనాలను అందజేశారు. ఈ రైతులు తమ పొలాల్లో ఈ విత్తనాలను పండించి, తద్వారా పండిన విత్తనాన్ని ఇతర రైతులకు చేరవేసేలా ఒక బృహత్తర కార్యక్రమం రూపొందించబడింది. ఇది విత్తన లభ్యతను పెంచడమే కాకుండా, నాణ్యమైన విత్తనంపై రైతులకు అవగాహన కల్పించడానికి దోహదపడుతుంది.శాస్త్రవేత్తల పర్యవేక్షణ, సలహాలుఈ కార్యక్రమం విజయవంతం కావడానికి, పండించిన పంటను పర్యవేక్షించడానికి ప్రతి మండలానికి ఒక శాస్త్రవేత్తను నియమించారు. ఈ శాస్త్రవేత్తలు పంట పొలాలను సందర్శించి, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తారు. దీనివల్ల రైతులు ఎదుర్కొనే సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుంది. అంతేకాకుండా, ఒక క్షేత్ర దినోత్సవాన్ని కూడా నిర్వహించడం జరుగుతుంది. ఇది రైతులు తమ అనుభవాలను పంచుకోవడానికి, నిపుణుల నుండి మరింత తెలుసుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది.కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. వి. లక్ష్మీనారాయణమ్మ ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నాణ్యమైన విత్తనం పంట దిగుబడిని గణనీయంగా పెంచుతుందని, తద్వారా రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఆమె తెలిపారు. రైతులందరూ ఈ మంచి ఉద్దేశ్యంతో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని తెలుసుకొని, దీనిని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ వినూత్న కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతుందని ఆశిద్దాం.



# తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ముస్తాబైన ప్రభుత్వ కార్యాలయాలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 01:

మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలలోని గ్రామపంచాయతీలు తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సర్వంగ సుందరంగా ముసబు చేయడం జరిగింది.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్ల పరిశీలన

అవతరణ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 1)







ఆదివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, కలెక్టరేట్ ఏవో యూనస్, సంబంధిత ఇతర అధికారులు సిబ్బంది తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా. ముఖ్య అతిథి గా? శ్రీ కె. కేశవరావు గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ముఖ్యఅతిథిగా జెండా ఆవిష్కరణ , ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రసంగం, శకటాల ప్రదర్శన, ప్రముఖులు, మీడియా, అతిథుల కోసం ఏర్పాటు చేసే సీటింగ్ గ్యాలరీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. దయాస్, అలంకరణ, మైక్, స్పీకర్స్, తాగునీరు, తదితరాలపై పలు సూచనలు చేశారు. , జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక ప్రదర్శనలు, పోలీసుల గౌరవ వందనం, బ్యాండ్, బందోబస్తుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలు అట్టహాసంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టరేట్ సూపర్డెంట్లు, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల కు న్యాయం చేయాలని మ్యానిఫెస్టోలో పెట్టించినోళ్ళం

# హక్కులను సాధించుకోలేమా సంగిశెట్టి క్రిస్టఫర్

హైదరాబాద్. జూన్. 1 ప్రజా గొంతుక డెస్క్.







తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని మ్యానిఫెస్టోలో పెట్టించిన టి యు జేఏసీ నాయకులు తుమ్మల ప్రపోల రామ్ రెడ్డి సుల్తాన్ యాదగిరి. ల నాయకత్వంలో ఉద్యమకారుల సంక్షేమం ఆత్మ గౌరవం కోసం సంక్షేమ బోర్డు సాధించేవరకు పోరాటాలు చేస్తామని ఉద్యమకారుల ఏకైక లక్ష్యం ఉద్యమకారుల సంక్షేమ బోర్డే అని రాష్ట్ర టి యు జెఏసి.ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులు ఉద్యమకారుల హక్కుల కోసం ఆత్మగౌరం సంక్షేమం కోసం కొట్లాడ లేమా. అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తున్నదనే నమ్మకం విశ్వాసం ఉన్నదని అందుకే గత ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఉద్యమకారులదేనని ఆయన అన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య కోశాధికారి చంద్రశేఖర్ ప్రసాద్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి లక్ష్మి కాంత్ అక్క అంజలి ధనలక్ష్మి బాకారం లావణ్య సుజ్జి అరుణ సుచరిత అనురాధ సాయిలు తదితరులు పాల్గొన్నారు



## జనప్రియ టౌన్షిప్ లోని డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారాన్నిఏర్పాటుచేస్తాను.నెమలి.అనిల్‌కుమార్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి 1జూన్ 2025

మల్లాపూర్ డివిజన్లోని జనప్రియ టౌన్షిప్ లో గత 15 సంవత్సరాలుగా ఉన్న ప్రధాన డ్రైనేజీ సమస్యను అదిగమించడానికి జనప్రియ టౌన్షిప్ సభ్యులతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ కాలనీ వాసులతోపాటు కలసి పర్యటించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా జనప్రియ టౌన్షిప్ లో డ్రైనేజీ సమస్యను అధిగమించడానికి కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి తో మాట్లాడి తప్పకుండా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని ఏర్పాటు చేస్తానని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి శ్రీకాంత్ రెడ్డి, జనప్రియ టౌన్షిప్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, గణేష్, ఆంథోని ,దయాకర్ రెడ్డి, పోశెట్టి, అశోక్ మూర్తి తో పాటు కాలనీ సభ్యులు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగినది

# తెరవే రెండవ జిల్లా మహాసభలు విజయవంతం

## ఆద్యకళను పరిరక్షించుకోవాలి

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.





తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెండవ మహాసభలను కర్షక్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా తెరవే అధ్యక్షులు సిరిసిల్ల గఫూర్ శిక్షక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలకు ముఖ్యఅతిథిగా ఆద్యకళ వ్యవస్థాపకులు ఆచార్య జయధీర్ తిరుమలరావు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొడి మల్లారెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించడం జరిగింది. తెరవే రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భాష,సాహిత్యం,సంస్కృతుల పరిరక్షణ కోసం తెరవే నిరంతరం కృషి చేస్తున్నదని





అందులో భాగంగానే ఆచార్య జయదీర్ తిరుమలరావు ఆధ్వర్యంలో ఆద్యకళ ను స్థాపించడం జరిగిందని తెలిపారు. గత ఐదు దశాబ్దాలుగా తిరుమల రావు అలుపెరుగకుండా ఆదివాసీ,గిరిజన,జానపద కళాఖండాలు,పనిముట్లు,సంగీత వాద్య పరికరాలను సేకరించి భావితరాలకు వారసత్వంగా అందించేందుకు జీవితకాలం శ్రమించారని తెలిపారు. అలాంటి ఆద్యకళకు శాశ్వతంగా మ్యూజియం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తే కొంతమంది విద్యార్థులను ఎగదోసి ఆద్యకల ను వ్యతిరేకిస్తున్నారని, దీనిని తెరవే తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం,ప్రజాస్వామ్యవాదులు, కవులు,రచయితలు స్పందించి ఆద్యకళ ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆచార్య జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ తేరవే ఉద్యమ కాలం నుండి ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని,మారుతున్న సామాజిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రణాళికలను రూపొందించుకుంటూ కార్యక్రమాల రూపకల్పన చేస్తూ ఆచరణలో ఉంచాలని సూచించారు. తెరవే నిబద్ధతతో పని చేస్తున్నందునే గతంలో తేరవేను నిషేధించాలని ప్రయత్నించారని తెరవే ఏనాడు వెనుకంజవేయ లేదని తెలిపారు. మారుతున్న దేశకాల పరిస్థితుల్లో కవులు,రచయితలు మౌనంగా ఉండడం ప్రమాదకరమని మరింత నిబద్ధతతో‾లిపింది. కవులు,రచయితల పాలకుల గుట్టును బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెరవే వివిధ జిల్లాల నుండి వచ్చిన రచయితలు మరియు గాజోజు నాగభూషణం, భూర్ల వెంకటేశ్వర్లు,ఉదారి నారాయణ,జి లచ్చయ్య,యాదగిరి ఆదేపు లక్ష్మణ్ ,ప్రేమ్ లాల్, నారాయణ గౌడ్,సి వి కుమార్, తోకల రాజేశం,నర్సింహారెడ్డి, మోహన్,లింగం,రామచంద్రం, విజయశ్రీ,మోహన్ రాజ్, రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.



## ప్రగతి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ టౌన్ ప్రతినిధి రమాపతి రావు /జూన్1

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 2001%-%02 లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం పట్టణ కేంద్రంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్ లో గురు శిష్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ,మీలాంటి ప్రతిభావంతుల్ని మళ్లీ చూడడం ఎంతో గర్వంగా ఉందని,మీరు వేర్వేరు రంగాల్లో ఎదిగి, మన బడికి గౌరవం తీసుకొచ్చారని, మిమ్మల్ని చూసి జూనియర్లు స్ఫూర్తి పొందుతున్నారని,సమాజ సేవ చేయాలని,తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండాలని,మీ విజయానికి మూలం తల్లిదండ్రులేనని, వారి వృద్ధాప్యంలో ప్రేమ,శ్రద్ధ అవసరమని,వారిని చూసుకోవడం మన ధర్మంఅని,ఇలాంటి సమ్మేళనాల ద్వారా గురు శిష్య బంధం బలపడుతుందని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో గడిపినటువంటి మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ,ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కరస్పాండెంట్ బాలె జయశ్రీ, ఉపాధ్యాయులు రాజేశం, రాపర్తి నర్సయ్య,సత్యనారాయణ,పురుషోత్తం, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు యాచమనేని అజయ్ రావు , కోల రాజు, ఇద్దం సుధీర్ రెడ్డి ,దొంతి సతీష్,పొన్నం శ్రీకాంత్, తాటిపాముల రాజశేఖర్, భరత్,గట్టు నరేష్,నీలి రమేష్,జీవన్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ జన్మదిన వేడుకలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదన్న ఆశీస్సులతో, పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్ చౌహన్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సిహెచ్ చంద్రలింగం,మోనాచారి,మండల ప్రధాన కార్యదర్శిలు సిహెచ్ హనుమంతు,పెరమళ్ళ వెంకటేష్, పోమాల నరేష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చలివేంద్రం మహేష్,గిరిజన మోక్ష అధ్యక్షులు కాట్రావత్ మహేష్,మండల కోశాధికారి కాటన్ పల్లి ప్రవీణ్, గిరిజన మోర్చ నాయకులు రాజేందర్ నాయక్,శ్రీశైలం,కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు వేపూరి గోపాల్,పెద్దంతారం బూత్ 117 అధ్యక్షుడు పెరమళ్ళ మొగులయ్య,రాఘవేందర్ చారి,పృథ్వీరాజ్ గౌడ్,కోస్గి శీను, శ్రీశైలం,శివ,సంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...








శివ్వంపేట మండల పరిధిలోని రత్నాపూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల 2006,2007 పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరై ఒకరినొకరు కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజయ్య, మోహన్ రెడ్డి, రమేష్, వెంకటేష్, ఝాన్సీ రాణి, సుస్మిత రెడ్డి, ఆనంద్, విద్యార్థులు శివకృష్ణ, పాండు, ఆంజనేయులు, నర్సింలు, గోవిందు, నవీన్, స్వామి, విట్టల్, దాసు, కృష్ణ గౌడ్, సాయి గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్, అనిల్ చారి, గణేష్, అశోక్, సాయ గౌడ్ , రాజు, విజయ్, శ్రీకాంత్, పిట్ల శ్రీనివాస్,మాధవి, అరుణ, సునీత, దీపిక, సంతోష, మంగమ్మ,మమత, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రాజీవ్ యువ వికాసం ప్రారంభం. కామారెడ్డి జిల్లా.కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షలుగిరెడ్డి.

### మహేందర్ రెడ్డి వెల్లడి.

రామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.




జూన్ 2న రాజీవ్ యువవికాసం స్కీమ్ ప్రారంభంరాష్ట్ర వ్యాప్తంగా మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంజూన్ 10 నుంచి 15 వరకు శిక్షణా కార్యక్రమాలుశిక్షణ పూర్తి కాగానే ఉపాధియూనిట్ల గ్రౌండింగ్అక్టోబర్ 2 నాటికి 5 లక్షల మంది యువతకు లబ్ధిరాజీవ్యువవికాసం కోసం రూ.8 వేలకోట్లకు పైగా ఖర్చుపదేళ్ల బీఆర్ఎస్ సంక్షేమ ఖర్చు, ఒక్కరాజీవ్ యువవికాసంతో సమానందేశంలోనే రాజీవ్ యువవికాసం ఒక రికార్డ్గౌ.శ్రీ, కెప్టెన్నలమాద ఉత్తమ్ కుమార్ రెడితెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు మరియు భారీ నీటపారుదల శాఖ మంత్రి%య% వర్యులుగిరెడ్డి మహేందర్ రెడ్డి పోసానిపేట్ గ్రామ మాజీసర్పంచ్ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు.

## నేలపట్లలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం,నేలపట్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలోని సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి పూజించారు.సుమారు 30 ఏళ్ల తర్వాత ఒకరినొకరు పలకరించుకుంటూ,చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతులుగా తీర్చిదిద్దిన తమ ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు.చదివిన బడి,నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ,చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. పూర్వ విద్యార్థులంతా గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.పూర్వ విద్యార్థులంతా తమ ఉపాధ్యాయులతో ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమను గుర్తు పెట్టుకొని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులంతా సత్ప్రవర్తనతో వివిధ స్థాయిలలో స్థిరపడటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణమూర్తి, శ్రీనివాస్, కృపాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్, భారతి, పూర్వ విద్యార్థులు పల్లె కృష్ణయ్య, తిరందాసు వెంకటేష్, పల్లె రాజు, పోలోజు బ్రహ్మచారి, డి రాములు, సిహెచ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎం పీపీ హరికృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు.

తెలిపిన శివంపేట గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వజ్జ శ్రీనివాస్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 01:



మెదక్ జిల్లా. శివంపేట మండల తాజా మాజీ ఎంపీపీ మున్నూరు కాపు ముద్దుబిడ్డ, బీసీ నాయకుడు, ఎదుల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి హరికృష్ణ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శివంపేట గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వజ్జ శ్రీనివాస్, శివంపేట మండల ప్రజా గొంతుక రిపోర్టర్ సానే ఆనంద్ ఇలాంటి జన్మదిన వేడుకలను హరికృష్ణ మరెన్నో జరుపుకోవాలని మరిన్ని ఉన్నత పదవులు పొందాలని భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.



## ఘనంగా పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఫారూక్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 1)సూర్యాపేట :

రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, 36వ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఫారూక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందిన నాయకులు రమేష్ రెడ్డి అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అంతకుముందు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, 36వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఫారూక్ మాట్లాడుతూ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా పలు చోట్ల అన్నదానం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.ప్రజా నాయకుడైన పటేల్ రమేష్ రెడ్డి మరిన్ని ఉన్నత స్థాయి పదవులు పొంది ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫిరోజ్, షారుక్, సమీర్, మధు, సిద్దు,శ్రీను, అల్తాఫ్, మజుద్,నసీర్, మల్లేష్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి గణేష్ కు ఎన్టీఆర్ అవార్డు ప్రధానం

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 1)సూర్యాపేట:



గత 3 దశాబ్దాలుగా మనం వికాస వేదిక ద్వారా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, తన స్వీయ రచన ద్వారా చేసిన సాహితీ సేవలకు గుర్తింపుగా సూర్యాపేటకు చెందిన సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్ ఎన్టీఆర్ స్మారక అవార్డును అందుకున్నారు. విజయ వాడకు చెందిన ప్రముఖ సాహితి సాంస్కృతిక సంస్థ ఎక్సరే ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన తెలుగు రాష్ట్రాల ప్రముఖులకు ఎన్టీఆర్ స్మారక అవార్డులను ప్రధానం చేస్తుంది.అందులో భాగంగా శనివారం రాత్రి విజయవాడ లోని సిద్ధార్థ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ఉత్సవాల్లో పెద్దిరెడ్డి గణేష్ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఎన్టీఆర్ స్మారక అవార్డు అందుకున్నారు. ఎక్స్రే రే ప్రధాన సంపాదకులు కొల్లూరు అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, విజయవాడ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తోపాటు పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా పెద్దిరెడ్డి గణేష్ చేసిన సేవలను కొనియాడారు. ఈ అవార్డుల కార్యక్రమంలో సూర్యాపేట కు చెందిన ప్రముఖులు,మిత్రులు గాలి శ్రీనివాస్ పిట్టల వెంకన్న, ఉప్పు శ్రీనివాస్, బొలి శెట్టి మధు కుమార్ తోట శ్యాం ప్రసాద్, శ్రీనివాస్, పెద్దిరెడ్డి చంద్రశేఖర్, పెద్దిరెడ్డి కృష్ణ, పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి అభిమానులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుండి గ్రామ గ్రామాన భూభారతి సదస్సులు

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)

మల్దకల్ మండలంలోని ఈ నెల 3తేదీ నుండి 16వ తేదీ వరకు గ్రామాలలో భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి తహసిల్దార్ ఝాన్సీ రాణి తెలిపారు.3న శేషంపల్లి, పాల్వాయి,4నకుర్తి రావులచెరువు,అమరవాయి 5న తాటికుంట,బూడిదిపాడు 6ననాగర్ దొడ్డి,బిజ్వారం,9న విఠలాపురం,నేతువానిపల్లి 10న మల్లెందొడ్డి,సద్దలోనిపల్లి 11నఎల్కూరు, మద్దెలబండ,12న ఎద్దులగూడెం,ఉలిగేపల్లి,13న చర్ల గార్లపాడు,అడవి రావులచెరువు,16నమల్దకల్ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ప్రజా నాయకులు పటేల్ రమేష్ రెడ్డి

డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్, (జూన్1) సూర్యాపేట:




ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం ప్రజల పక్షాన నిలిచే జన హృదయనేత రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉండ్రుగొండ గిరి దుర్గం అభివృద్ధి డాక్టర్ డాక్టర్.ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం పటేల్ రమేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.అనంతరం ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద సుమారు 1000 మంది పేద ప్రజల కు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని చెప్పారు. ఫ్రెండ్ ఇండియా సంస్థ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని సర్పంచ్ గా, కాంగ్రెస్ నాయకులు గా ఎలాంటి పదవులు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశాడని అన్నారు. రానున్న రోజుల్లో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సాజిద్ ఖాన్, నాయకులు గుణగంటి నాగరాజు, తమ్ముడు పాషా, ఉబేర్, మహమ్మద్ హబీబ్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉజ్వల జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

15 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు

ప్రజా గొంతుక న్యూస్,( జూన్ 1)సూర్యాపేట :

జిల్లా కేంద్రంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో 2008-10 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన అన్ని గ్రూపుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.15 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులనుఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపులు ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పునర్ ప్రారంభం తాసిల్దార్ సాయిరాజ్

ప్రజా గొంతుక న్యూస్,పోలవరం

రేషన్ షాపుల ద్వారా నిత్యవసరకు పంపిణీ పునః ప్రారంభం అయ్యిందని మండల తాసిల్దార్ సాయిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒకటో తారీకు నుండి 15 తారీకు వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంటాయని, ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం 4:00 నుండి రాత్రి 8:00 గంటల వరకు లబ్ధిదారులు తమకు అనుకూలమైన సమయానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ తీసుకోవచ్చని ఆయన అన్నారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్లు ద్వారా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కంభంపాటి శ్రీనివాసరావు, వీఆర్వోలు గాంధీ, వినయ్, టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డు కృష్ణ, జనసేన మండల అధ్యక్షులు గు నపర్తి చిన్ని, సీనియర్ నాయకులు కొణతాల ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, బొరగం వెంకటలక్ష్మి,వల్లభనేని మంగతాయారు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పిల్లి నాగరాజు, కుంచె దొరబాబు, మంగిన కొండబాబు, రేషన్ డీలర్లు, గ్రామ ప్రజలు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పొగాకు పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలి..

పొగాకు కొనుగోలు విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపాలి
విలేకరుల సమావేశంలో పాల్గొన్న.ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్...
జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక




జోగులాంబ గద్వాల జిల్లాలోని రైతులు పండించిన పొగాకు పంటను పూర్తి మొత్తంలో కొనుగోలు చేయాలని, పొగాకు కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతు కష్టపడి పండించిన పొగాకు పంటను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, రైతులు పండించిన పొగాకు పంటను పూర్తి మొత్తంలో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పొగాకు పంటను తీసుకురావడానికి రైతుకు గోనెతట్లు ఇవ్వకుండా, తీసుకెళ్లిన తర్వాత గేటు పాస్ ఇవ్వకుండా మరియు మీ గోదాములు నిండాయనే ఉద్దేశంతో నాణ్యతను సాకుగా చూపుతు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. అవసరమైతే పొగాకు రైతుల సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడానికి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, కార్తీక్ గోపాల్ మల్దకల్, ప్రేమ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక



ఈరోజు అయిజ జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర)పాఠశాలలో20 సంవత్సరాల కిందట చదువుకున్న 2004-05 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులంతా కలుసుకొని అప్పటి హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయుల బృందాన్ని, గౌరవిస్తూ విద్యార్థులంతా గురువులకు పాదాభివందనాలు చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రతి తరగతి గదిలో కూర్చొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు అనంతరం ప్రస్తుతం పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకంగా హేమలత మేడం చేతుల మీదుగా ప్రస్తుత హెడ్మాస్టర్ అయినటువంటి రాములు సార్ గారికి బీరువా బహుమతిగా ప్రధానం చేశారు...అనంతరం శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులందరికీ శాలువ మెమో%శీ%టోస్ తో సత్కరించారు...అనంతరం విద్యార్థులంతా గ్రూప్ ఫోటో దిగి నృత్య ప్రదర్శనలతో ఆనంద క్షణాలు గడిపారు.ఈ కార్యక్రమంలో అప్పటి హెడ్మాస్టర్ అయిన ఎల్లారెడ్డి సార్ గారు, తెలుగు పండితు నాగేంద్ర0గారు, హిందీ పండితు ప్రకాష్ రావు గారు, ఇంగ్లీష్ టీచర్ సోలమను ప్రకాష్ గారుబయలాజికల్ సైన్స్ టీచర్ హేమలత మేడం గారు, సోషల్ టీచర్ వెంకటేశ్వర్లు గారు, పిఈటి విజయ్ బాబు సారు, జి సి మద్దిలేటి సార్ గారు, మల్లయ్య సార్ గారు,బొజ్జన్న సార్ గారుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి 58 వ జన్మదినం సందర్భంగా మునుగోడు లో అధికారిక క్యాంపు కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు.రక్తదానం చేసిన యువకులకు పత్రాలు అందజేశారు.అనంతరం తన జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా అభిమానులు కార్యకర్తలకు వడ్డించారు.రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు మునుగోడు క్యాంప్ కార్యాలయానికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మునుగోడు నియోజకవర్గంతో పాటు వివిధ జిల్లాల నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి పెద్ద ఎత్తున మనుగోడుకి నాయకులు వచ్చారు.కొందరు బొకేలు శాలువాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలుపగా మరికొందరు నోట్ బుక్స్,పెన్నులు ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు.నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులతోపాటు అధికారులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మునుగోడు నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పైన ఉన్న అభిమానంతో క్యాంపు కార్యాలయానికి వచ్చి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి ప్రయాస పడుతూ అభిమానంతో వచ్చిన దివ్యాంగుల మధ్య కూర్చుని వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి తో పాటు,రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ బంద్రు శోభారాణిలు మునుగోడు క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మిక నాయకులు చింతల నాగరాజు కు ఘన సన్మానం

ప్రజా గొంతుక జీడిమెట్ల



జీడిమెట్ల పారిశ్రామిక వాడలో సాయినార్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఆరవ అగ్రిమెంటు చేశారు. మూడు సంవత్సరాల గాను 16 వేల రూపాయలు అగ్రిమెంటు చేసినందుకు సాయినార్ లేబరేటరీ కంపెనీ కార్మికులు యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు ను గజమాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సాయినార్ కంపెనీలో ఆరు అగ్రిమెంట్లు చేసే వరకు నన్ను అధ్యక్షులుగా కొనసాగించినందుకు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఏ కంపెనీలో చేయనంత బ్రహ్మాండమైన అగ్రిమెంటు చేసినందుకు సాయినార్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్మికులందరూ కలిసికట్టుగా ముందుకెళ్లడం వలన ఇంకా మరెన్నో మంచి అగ్రిమెంట్లు చేస్తానని కార్మికుల కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయినర్ కంపెనీ కార్మికులందరూ పాల్గొన్నారు.



# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,పరిగి మండల పరిధిలోని, చిగురాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య గారి జన్మదిన వేడుకలు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది,వారితో పాటు ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్,పరిగి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్,దోమ మాజీ ఎంపీపీ మల్లేశం,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజి రెడ్డి, రాఘవపూర్ మాజీ సర్పంచ్ జగన్, రుకుంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మీదిగడ్డ శ్రీనివాస్, జాపర్ నారాయణ, బాలల,సంతోష్, కృష్ణ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వేణు యాదవ్ ను సన్మానించిన దుర్గయ్య

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

బీజేపీ మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణు యాదవ్ ను సన్మానం చేసిన దుర్గయ్య.భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ ఉపాఅధ్యక్షులుగా ఎన్నికైన గుండెబోయిన వేణు యాదవ్ ను సన్మానం చేసిన ఆ గ్రామ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కొండూరు దుర్గయ్య హర్షం పరుస్తూ ఆదివారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యూత్ రాజు,చరణ్, అవినాష్, లింగస్వామి, బన్నీ, సాయి,మచ్చి, నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.




# కామారెడ్డి సీపీవోకు పదోన్నతి.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.

జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి(సీ పీవో) రాజారాం ప దోన్నతి పొందారు. ఆయన కరీంనగర్ జాయింట్ డైరెక్టర్ గా వెళ్తున్నారు. రాజారాం 2021 మార్చిలో కామారెడ్డి జిల్లా సీపీవోగా బాధ్యతలు చేపట్టారు. నాలుగేళ్లకుపైగా ఆ బాధ్యతల్లో ఉన్నారు. ఆయన స్థానంలో రం గారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న సుజాత పదోన్న తిపై రానున్నట్లు సమాచారం.

# నేడు జగరబోయే బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి...

బి ఆర్ ఎస్ మండల నాయకులు కీసర సంకీర్త్ రెడ్డి..తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్.



నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంబర్భం గా తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు.మాజీ పాలేరు శాసనసభ్యులు కంధాల ఉపేందర్ రెడ్డి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాత మధుసూదన్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా.ఆర్ ఎస్ పార్టీ.మండల నాయకులు కీసర సంకీర్త్ రెడ్డి. ఆధ్వర్యం లో నేడు మండల పరిధిలోని సుబ్లైడ్ గ్రామాల్లో ఉదయం బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించానున్నారు, కావున మండలం లోని వివిధ గ్రామలా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులూ కార్యకర్తలు అభిమానులు . సకలం లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునించారు,

# జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

మహమ్మదాబాద్ జూన్ 1ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కులక్చర్ల శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్. బీసీ విద్యార్థి సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్ ఆధ్వర్యం లోమహమ్మదాబాద్ మండల నూతన కమిటీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన ఎన్. వేణు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా డి వెంకటేష్ , వైస్ ప్రెసిడెంట్ సి కేశవులు, సిహెచ్ శ్రీనివాసులు వర్కింగ్ ప్రెసిడెంట్, సలహాదారు కే జనార్దన్ చారి, యు వెంకటేష్, ఎన్నిక అయ్యారు

ప్రజా గొంతుక
సోమవారం 02 జూన్ 2025

# అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర అవతరణ

నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న
ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 1)సూర్యాపేట:



1200 మంది అమరుల పోరాట త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్, పొలిటికల్ జేఏసీ చైర్మన్ కోదండరాం, ఓయూ జేఏసీ నాయకులు పిడమర్తి రవి, బాలలక్ష్మి, జంపాల రాజేష్ ఎందరో విద్యార్థి జేఏసీ నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారని తెలిపారు. యూపీఏ చైర్ పర్సన్ గా ఉన్న సోనియాగాంధీ స్వర్గీయ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో తెలంగాణ ఇవ్వాలనే సంకల్పంతోని ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం హర్షనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో నిరుద్యోగులకు న్యాయం జరగలేదని 30 లక్షల మంది నిరుద్యోగుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న విద్యార్థి జెఏసి నాయకులకు ప్రతి జిల్లాకు ఒక నామినేటెడ్ పోస్ట్ కేటాయించాలని పేర్కొన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని సబ్బండ వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.

# వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి చట్ట సభల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి
-తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 1)సూర్యాపేట :



వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఆ సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.సంఘ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఇరగడింద్ల అంజయ్యతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సరిపడా నిధులతో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర కులస్తులకు ప్రత్యేకంగా 25 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. వడ్డెర కులస్తుల హక్కుల సాధనకు తమ సంఘం ముందుండి పోరాడుతుందని అన్నారు. ఏదైనా ప్రమాదానికి గురైతే పది లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, రాష్ట్ర వైస్ చైర్మన్ కుంచపు దేవరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లపు దుర్గయ్య, రాష్ట్ర కార్యదర్శులు గుర్రం శ్రీనివాస్, ఆలకుంట్ల ఉపేందర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దండుగల సైదులు, జిల్లా గౌరవ అధ్యక్షులు శివరాత్రి రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచం సురేష్, జిల్లా వైస్ చైర్మన్ నల్లబోయిన భార్గవ్, జిల్లా ఉపాధ్యక్షులు కోడదల రాంబాబు, జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు కొడదల కళింగం, గొగుల లక్ష్మయ్య ,జిల్లా మహిళా అధ్యక్షురాలు కుంచం గోపమ్మ, శివరాత్రి శ్రీను, ఒర్సు పాపయ్య, జిల్లా కోశాధికారి తురక హరీష్, కార్యదర్శులు కుంచం రాములు, కుంచం అజయ్, పల్లపు వెంకట్,కుంచం ఉపేందర్, రాములు, గోగుల మట్టయ్య,కుంచం మహేష్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 1)సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో అభిమానులు నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఖమ్మం రోడ్ లో ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కొత్త బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు షారుక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏరియా హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు , బ్రెడ్లు పంపిణీ చేశారు.అయన నివాసం వద్ద అభిమానులు కుటుంబ సభ్యుల మధ్య రక్తదాన శిబిరం భారీ ఎత్తున నిర్వహించి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ నా జన్మదినం అంటే కేవలం ఉత్సవాలే కాదు సేవా కార్యక్రమాలు జరపడంలో కూడా మేము ముందుంటామని తెలియజేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు నా అభిమానులకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తున్నాడని తెలియజేశారు. 3 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు తీసుకొొచ్చి నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించడంతోపాటు రైతులకు రుణమాఫీ, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తూ 200 యూనిట్ల ఉచిత కరెంటు ,ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు 10 లక్షల రూపాయలు కార్పొరేట్ వైద్యం, పేద ప్రజలకు బుక్కడు అన్నం పెట్టడానికి సన్న బియ్యం పథకం ఇలా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు చేపడుతున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు.నా కార్యకర్తలు అభిమానులు ఆశీర్వాదంతోనే నేడు టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడం జరిగిందన్నారు.రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా నా మొదటి పుట్టిన రోజు ను ఇంత ఘనంగా నిర్వహించిన అందరికీ జీవితకాలం రుణపడి ఉంటాను అన్నారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ ద్వారా లబ్ధి పొంది పార్టీకి ద్రోహం చేస్తున్నానన్నారు,మేమే నాయకులమని చెప్పి కొంతమంది బ్రోకర్లు రాజకీయ నాయకులుగా ముందుకు వస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎవరు అధైర్య పడొద్దు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నా కార్యకర్తలకు అభిమానులకు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా,కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, వెంకన్న నాయక్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్ వెలుగు వెంకన్న, ఎడ్ల గంగాభవాని వీర మల్లు యాదవ్, తండు శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, నాయకులు పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, ధర్మా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా నాయకులు సాజిద్ ఖాన్, పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా ల్యాప్ టాప్ అందజేత

విద్యార్థులు ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని పొందాలి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా కాసిపెట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ రావు సుజాత ల కుమారుడు ఆశ్రిత్ ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ క్యాంప్ కార్యాలయంలో శాలువతో సన్మానించి ల్యాప్ టాప్ ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ప్రపంచంతో పోటీ పడే విదంగా చదువులో ముందుకు సాగాలన్నారు. ఉన్నత విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు.విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. జాతీయ స్థాయి జె ఈ ఈ ఎంట్రెన్స్ ద్వారా మంచి ర్యాంక్ సాధించి సెంట్రల్ యూనివర్సిటీ లో ప్రవేశం పొంది విద్యను అభ్యసిస్తున్న తీగల ఆశ్రిత్ ని భవిష్యత్ లో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిసి విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో వారికి ల్యాప్ టాప్ లను అందజేసిందన్నారు.ఎల్లప్పుడూ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు .అనంతరం కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ మా మండలం నుండి సెంట్రల్ యూనివర్సిటీ లో విద్యానభ్యసించే ఆశ్రిత్ ని అభినందించారు.అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని తీగల శ్రీనివాస్ రావు కాసిపెట మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, నాయకులు మెరుగు శ్రీనివాస్, విద్యార్థి తండ్రి తీగల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలలో అధికార పార్టీ నాయకుల పెత్తనం

అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తున్న మండల అధికారులు సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ నాయకులు గోకినేపల్లి ప్రభాకర్,నూపా భాస్కర్
ప్రజా గొంతుక జూన్ 1 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి:అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు అందజేయాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి,తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ముందుగా మండల కేంద్రంలో ని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ నాయకురాలు కల్లూరి పద్మ అధ్యక్షత న అరుగ్యారెంటిల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సు ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ లు పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారు ఇంత వరకు సక్రమంగా దానిని అమలు చేయలేదని,ప్రతి మహిళకు రెండు వేల ఐదువందల రూపాయలు ఇస్తామన్నారు.అధికారంలోకి వచ్చి దగ్గర దగ్గర రెండు సంవత్సరాల కావస్తున్నా ఇంత వరకు దాని ఊసే లేదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని,కొంత మంది చిన్నా చితకా నాయకులు చేతివాటం కూడా చూపిస్తున్నారని అన్నారు.గతంలో ఎన్నడు లేని విదంగా అధికారిక కార్యక్రమాలలో పార్టీ నాయకులు హడావుడి ఎక్కువగా కనిపిస్తుందని,న్యాయ బద్దంగా అధికారులు,గ్రామ స్థాయిలలో ఉన్నాటువంటి కమిటీలు అర్హులను ఎంపిక చేయడం మానేసి అధికారులు కూడా అధికార పార్టీ కార్యకర్తలా వ్యవహరింస్తూ,ప్రభుత్వ కార్యాలయాలను సైతం అధికార పార్టీ కార్యాలయాలుగా మార్చారు అన్నారు.అధికారిక కార్యక్రమాల్లో అర్హత లేకపోయినా అధికార పార్టీ నాయకులను స్టేజిల పైన కూర్చోబెట్టి కార్యక్రమాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మండలంలో అధికారులు వ్యవరిస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వం ఫోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజన రైతులను ప్రోత్సహిస్తే ప్రజా ప్రభుత్వం అని చెప్పే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పోడు భూములను దున్నకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం జరుగుతుందన్నారు.ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే అని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పథకాలలో అధికార పార్టీ జోక్యం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేసారు.అదేవిధంగా పోడు రైతులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురిచేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.లేని యడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.అనంతరం స్థానిక తహశీల్దార్ గన్యా నాయక్ కు సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్,కల్లూరి కిషోర్,మండల నాయకులు నూపా సరోజని,నకిరకంటి నాగేశ్వరరావు,బండారు నాగేంద్రబాబు,పద్దం లక్ష్మణరావు,ఓరుగంటి శ్రీను,శాస్త్రబోయిన వెంకటేశ్వరరావు మరియు కారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ రమేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా

తల్వార్ ను అందజేసిన సాజిద్ ఖాన్
ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 1)సూర్యా పేట:



రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద కార్యకర్తలు అభిమానులు అంబరాన్ని అంటేలా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా నాయకులు సాజిద్ ఖాన్ పటేల్ రమేష్ రెడ్డికి తల్వార్ ను అందజేసి మాట్లాడారు. భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆకాంక్షించారు.





## కొమురవెల్లి దేవస్థానానికి లక్షా రూపాయలు విరాళం
# అందించిన అముర వేణు...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామానికి చెందిన సామాజికవేత్త, యువ నాయకుడు అముర వేణు దైవ భక్తి చాటుకున్నారు.అముర వేణు వారి కుటుంబం తో కలిసి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని స్వామి వారి సేవ లో లక్షా నూట పదహారు రూపాయలు విరాళం గా సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుకున్న మొక్కులు తీర్చే కొమురవెల్లి మల్లన్న గుడి కి దైవభక్తితో లక్ష రూపాయలు విరాళంగా అందించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. తన వంతు సాయంగా గ్రామంలో, మండలంలో ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో దైవం కల్పించిన దానిలో తన వంతుగా ప్రజలకు ఎంతో సహాయపడతానని తెలియజేశారు.ఈకార్యక్రమంలోతల్లిదండ్రులు అమురా రాజయ్య అనసూయ, ఇవోఅన్నపూర్ణ, బుద్ది శ్రీనివాస్,ప్రధాన అర్చకులు మల్లికార్జున్ , యువ నాయకుడు పద్మ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కూచిపూడి కళాకారుల ప్రతిభ
## తెలుగువారి గొప్ప నృత్య సంపద కూచిపూడి

ప్రజా గొంతుక మన సాక్షి గొంతుక మంచిర్యాల భారతీయ శాస్త్రీయ సంప్రదాయ నృత్యాలన్నీ దేవుళ్లను ఆరాధిస్తూ కొనసాగుతాయి. అందుకే ఆయా అంశాలకు కళాకారులు పలికించే భావాల్లో ఆ భగవంతున్ని సాక్షాత్కరిస్తాడని వక్తలన్నారు. శ్రీ చక్ర ఆర్ట్స్ లయన్ డా? రంజిత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని టాలీవుడ్ ఫిలిం అవార్డ్స్ 2025 ఫెస్టివల్ ను హైదరాబాద్ త్యాగరాయగానసభ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు చక్కటి అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. భారతీయ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు. ఈ నాట్యోత్సవంలో మంచిర్యాల జిల్లా నుండి శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, గురువు, నేషనల్ లెవెల్ డా? ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్ లెన్స్ అవార్డు గ్రహీత, నాట్య విభూషణి శ్రీ అన్నం కల్పన శిష్యులు సాధిక, అలోఖి, కూచిపూడి నాట్య ప్రదర్శనలు చెశారు. వారి ప్రతిభను గుర్తించి. "గరుడ అవార్డు" ను ప్రధానం చెసారు.. అనంతరం గరువు కల్పన ను "స్వర్ణ నంది అవార్డ్" తో ఘనంగా సన్మానించి సత్కరించారు..




# మైనార్టీ యువతకు ప్రతిభా పరీక్ష
## ఈ నెల 5 న మెదక్ లోని మైనార్టీ ఫంక్షన్ హాల్ లో నిర్వహణ

ప్రజాగొంతుక( మెదక్ ప్రతి నిది జూన్ 1)మైనార్టీ యువతను ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో స్థిరపరిచేందుకు మెదక్ మిల్లి అసోసియేషన్ తరపున జూన్ 5 న మెదక్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటల నుండి ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు మిల్లీ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూఫీ సుజాయత్ అలీ ప్రకటించారు. ఈ మేరకు వారు మెదక్ లో విలేకరులతో మాట్లాడుతూ మైనార్టీ యువతను విద్యా ఉపాధి రంగాల్లో ముందుంచేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మొదటి దశలో ప్రతిభ పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి రాష్ట్రంలోని అత్యుత్తమ ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లయిన షైన్ ఇండియా స్టడీ సర్కిల్ లాంటి అత్యుత్తమ ప్రైవేట్ కోచింగ్ సెంటర్ ల నుండి గ్రూప్ -1,2,3,4, కానిస్టేబుల్,ఎస్సై, %ఠూా%, హైకోర్టు ఉద్యోగాలు,డీఎస్సీ కొరకు ఫ్రీ కోచింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పది మందికి నగదు పురస్కారాలు కూడా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సంస్థ బాధ్యులు సయ్యద్ నసీరుద్దీన్, మహమ్మద్ రియాజ్, జకీ, నదీం ఖాన్, గఫార్, అబేడ్ మౌలానా, ఫసీయొద్దీన్, షేక్ అహ్మద్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



# సేవ దృక్పథం చాటుకున్న లయన్స్ క్లబ్.....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఈ కాలంలో వివాహాలు, జన్మదినోత్సవాలకు లక్షల డబ్బులు ఖర్చు చేస్తున్నారు కానీ, బచ్చన్నపేట మండలానికి చెందిన లయన్స్ క్లబ్ సభ్యులు ప్రజల ఆరోగ్యానికి ఖర్చు పెట్టాలని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట వారి ఆధ్వర్యం లో మే మాసం లో జన్మదినోత్సవాలు, వివాహ వార్షికోత్సవాలు జరుపుకున్న ఈదులకంటి ప్రతాప్ రెడ్డి ,చల్లా శ్రీనివాస్ రెడ్డి, రామిని మదన మోహన్, మూసిని రాజు మల్లవరం వెంకటేశ్వర రెడ్డి కొయ్యాడ శ్రీనివాస్ మరియు మేకల రంగా రెడ్డి గార్ల ఆర్థిక సహాయం తో ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9:00 గంటలనుండి బచ్చన్నపేట ఇన్స్పెక్షన్ బంగ్లా ఆవరణలో ఏర్పాటు చేయగా సుమారు 500 మంది వివిధ ఆరోగ్య సమస్యలు నరాలు, చర్మం, నేత్రాలు, పిల్లలు, డెంటల్, ఆర్థోపెడిక్స్, స్త్రీల సంబందించిన సమస్యలు, కిడ్నీ, మూత్ర పిండాలకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పండ్లు పంపిణీ చేశారు ఇందులో డాక్టర్లు రంజిత్ కుమార్, విజ్ఞశ్రీ, నిశాంత్, ప్రీతి దయాళ్, సృజన్ కుమార్, శివ, కనక రాజు, సంతోషిణి, స్వప్న మూర్తి, లింగమూర్తి, నవీన్, సతీష్ సేవలు అందించగా లయన్స్ కార్యవర్గ సభ్యులు గంగం సతీష్ రెడ్డి, ముసిని రాజు,బద్దిపడగ గోపాల్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి రామిని శ్రీధర్, మట్టి శ్రీనివాస్, ఫిరోజ్, జిల్లా రాజేశ్వర్, జిల్లా రాజు, వెల్దుర్తి శ్రీనివాస్ మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ధ్యానోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 1 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం హైస్కూల్లో ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు శ్రీరామ చంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత యోగ ధ్యాన శిక్షణ లో ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని శాయంపేట ఎస్సై జక్కుల రమేష్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి తన శరీరాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉంచుకునేందుకు స్నాన పానాధులు ఎలా అవసరమో మనసుని హృదయాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛంగా ఉంచుకునేందుకు ధ్యానం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతాయని తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఉచిత యోగ మరియు ధ్యాన శిక్షణ కార్యక్రమంలో యువకులు విద్యార్థులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ కోఆర్డినేటర్ ఎం శారద, జిల్లా కోఆర్డినేటర్ జి అచ్చయ్య, కే రమేష్, రాంబాబు, సత్యనారాయణ, సుధాకర్, సురేందర్ పాల్గొన్నారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలోని జడ్పీపిఎస్ఎస్ 2007-08 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తమ జ్ఞాపకాలను, ఆనాటి మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు. పాఠశాల జీవితంలో తమ మధురానుభూతులను అందరితో పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకుంటూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. తమ అనుభవాలను పంచుకున్న ఉపాధ్యాయులు ఉపన్యాసం ప్రత్యేక ఆకర్షణీయం. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఈ రోజు కోసం ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నామని చివరకు ఇలాంటి రోజు వచ్చిందని తెలుపుతూ, వారి మిత్రులను మళ్ళీ 17 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు కోసం ఎంతో శ్రమించి, విజయవంతం చేసిన తమ మిత్రులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## రాజగోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు
# తెలిపిన నూకల బాల్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం భువనగిరి మాజీ ఎంపీ , మునుగోడు ఎమ్మెల్యే డైనమిక్ లీడర్ ప్రజా బాంధవుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా మునుగోడులో జరుగుతున్న వేడుకలలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారిని శాలువలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నెన్నో జరుపుకోవాలని వారు కోరారు. వారి హాయంలో జనగామ ప్రాంతం అభివృద్ధి చెందిందని తెలియజేశారు. వారికి మంత్రి పదవి రావాలని ఆ దేవుని కోరుకున్నట్లుగా తెలియజేశారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన
# నాగపురి కిరణ్ కుమార్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామనియోజకవర్గం. .. బచ్చన్నపేట మండల కేంద్ర నిరుపేద పద్మశాలి సామాజిక వర్గ కుటుంబానికి2,50,000.రూ.ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ జనగామనియోజకవర్గం బచ్చన్నపేట మండల కేంద్ర నిరుపేద పద్మశాలి సామాజికవర్గానికి చెందిన రాపెల్లి నాగలక్ష్మికి శ్రీనివాస్ బ్రెయిన్ సంబంధితవ్యాధితోబాధపడుతుండగా స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండు లక్షల యాభై వేల రూపాయల (2,50,000) ఎల్ఓసి మంజూరు చేయించారు. అట్టి ఎల్ఓసి మంజూరు పత్రాన్ని వారి కుటుంబసభ్యులకు గ్రామంలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగాబాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూసీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాగపురి కిరణ్ కి ధన్యవాదాలు తెలిపారుఈకార్యక్రమంలోబచ్చన్నపేట మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగాని బాలకిషన్,గోలి బుచ్చిరాజు, వెంకటేశం, పంది పెళ్లి ఎల్లారెడ్డి, లక్కర్స్ శ్రీకాంత్,సదానందం,శాంతయ్య, జనగామ బ్లాక్ అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్, మాజీ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి జనగాం మండల ప్రెసిడెంట్ బాలనీ నరేష్, యూత్ ఓబీసీ ప్రెసిడెంట్ జనగాం వెంకట్, ఓబిసి జిల్లా కన్వీనర్ రామకృష్ణ, అవధూత శ్రీనివాస్ రాపల్లి వెంకటేష్, మచ్చ భగవాన్, సిమ్ముల సుధాకర్ రెడ్డి, పాతూరి రామ్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మోహన్ రెడ్డి, రాపల్లి రామచంద్రం, రాగిశెట్టి అబ్బ సాయిలు, కిచెన్ జంగిడి సిద్ధులు, మరియు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# భారత కమ్యూనిస్టు పార్టీ పెద ప్రజల గొంతుక.

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో సీపీఐ పార్టీ పట్టణ 3వ మహాసభలులో ఘనంగా నిర్వహించినారు ముందుగా రాజీవ్ చౌక్ నుండి సూపర్ బజార్ వరకూ భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది అనంతరం రైల్వే స్టేషన్ లోనే కయూనిటీ హాల్ లో హాల్ మీటింగు నిర్వచించడం జరిగింది ముందుగా పార్టీ సీనియర్ నాయకులు గోపు సారయ్య జెండా ఆవిష్కరణ కసారపు లింగా రావు గార్లు అమరవీరుల స్థూపానికి నివాళ్ళు అర్పించిన తర్వాత మహాసభ ప్రారంభించడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేనా శంకర్ గారు జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లుపలుగొని మాట్లాడరు.ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి:దేశంలో బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అంతమొందిస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తూ మావోయిస్టులపై ఏకపక్ష దాడులు చేస్తూ 2026 లొ మావోయిస్టుల లేకుండా చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించడం సత్యం దూరం దేశంలో సైనికుల మీద ప్రజల మీద ఉగ్రవాదుల దాడులు చేసిన వారిని వదిలి దేశంలో అసమానతలు పోవాలని పోరాడే కమ్యూనిస్టులను తుదముట్టిస్తామనేటువంటి ఆలోచన బిజెపి ప్రభుత్వం విడనాడాలని కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై మాట్లాడితే దేశద్రోహులనే ముద్ర వేయడం నియంత పాలనకు నిదర్శనం.